

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 22 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా... కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిడమనూరు,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. మీకు ఇంకేమైనా కావాలా అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులతో ముచ్చటించారు. గురువారం మండల కేంద్రంలోని ఎన్నెస్పీ ఆవరణలో ఉన్న బీసీ బాలికల వసతి గృహన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో హాస్టల్ వార్డెన్ హాస్టల్లో అందుబాటులో లేకపోవడంతో వార్డెన్ రోజు ఉంటుందా ఉండదా అని సిబ్బందిని, విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. మీకు ఇష్టమైన సబ్జెక్ట్ ఎంటీ అని విద్యార్థులకు అడిగి బయాలజీలో కొన్ని పాఠాలు బోదించారు. హాస్టల్లో దోమలు అధికంగా ఉన్నాయని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకోచ్చారు. దోమల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి తహశీల్దార్ గాజుల ప్రమీలకు పలు సూచనలు చేసి అప్పుడప్పుడు హాస్టల్లో తనిఖీ చేపట్టాలని తహశీల్దార్ కు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐలు సైదులు, సంతోష, రెవిన్యూ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## పంటల సాగులో.. రైతులను చైతన్యంలో

# వ్యవసాయశాఖ పాత్ర కీలకం

**నిడమనూరు,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** వివిధ రకాల పంటల సాగులో రైతులను చైతన్యం చేయడంలో వ్యవసాయ అధికారుల పాత్ర కీలకమని, రైతులకు వచ్చే అదాయమే మాకు ముఖ్యమని, జిల్లాలో అధిక సాంద్రత పత్తి సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులకు అధిక సాంద్రత, పత్తి సాగు, వివిద రకాల పంటల సాగు పద్దతులు, యాజమాన్య పద్ధతులు, చీడ పీడల నివారణ చర్యలుపై వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు ఫీల్డ్ కి వెళ్లాలని, నేటి శిక్షణ కార్యక్రమంలో ఏమి నేర్చుకున్నారు.. ఏ విధంగా రైతులను చైతన్య పర్చుతారు అంటు అధికరులను అడిగి తెలుసుకున్నారు. సాదారణ పత్తి సాగుకు, అధిక సాంద్రత పత్తి సాగుకు ఉన్న తేడాలు రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం ఏలా పెరుతుందని శాస్త్రవేత్తలతో తెలుసుకున్నారు. వరి పంటపైనే ఆదార పడకుండా పంట మార్పిడి చేసే విదంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు చీడపీడలకు వాడే రసాయని ఏరువు






# వాట్సప్ వైద్యం వ్యక్తి మృతి

**అక్కడ ఆర్ఎంపీలే ఎంబిబిఎస్ డాక్టర్లు**
**ఇంజక్షన్ రియాక్షన్ తో వ్యక్తి మృతి**
**వైద్యుడు లేకుండానే కాంపౌండర్ల వైద్యం**
**విరోచనాలతో అస్వస్థతకు గుర్రై మృతి**
**ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన**

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):*

వైద్యుడు లేకుండానే కాంపౌండర్ లు వైద్యం చేయడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం చోటుచేసుకుంది. హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన గూడెపు నాగేశ్వరావు (48) అనే వ్యక్తి అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చారు. మొదట వైద్యుడు పరిశీలించిన అనంతరం వివరాలు 5లో..



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..

# కన్నులవిందుగా జరగాలి

వివరాలు 9లో..

## సంబరంగా రోస్ బడ్స్ పాఠశాల వార్షికోత్సవం

- క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలి
- పాఠశాలకు విద్యార్థులు పేరు ప్రఖ్యాత్రులు తీసుకురావాలి
- మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



వివరాలు 9లో..

## బీజేపీ రాష్ట్ర నాయకురాలు కవిత అమరేందర్ రెడ్డి ని కలిసిన మండల అధ్యక్షుడు.



**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి:** భారతీయ రాష్ట్ర నాయకురాలు కవిత అమరేందర్ రెడ్డి ని మండల అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత మొదటి సారి హైదరాబాద్ లోని కవిత నివాసం లో గురువారం మండల అధ్యక్షుడు వీరబాబు మర్యాదపూర్వకం కలిశాడు. ఈ సందర్భంగా కవిత అమరేందర్ రెడ్డి దంపతులు వీరబాబు ను శాలువా సన్మానించారు. ఈ సందర్భంగా మండలం లో పార్టీ కార్యకర్తలను కలుపుకొనిపోతూ మండలం లో పార్టీ ని బలోపేతం చేయాలని ఆమె సూచించిన్నట్లు వీరబాబు తెలిపారు.

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకునకు 8 శాఖలు మంజూరు

### - ఖాతాదారులకు మరింత సేవలు అందిస్తాం

### - బ్యాంక్ చైర్మన్ తడక రమేష్




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)** రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకునకు 8 బ్యాంక్ శాఖలు ఏర్పాటు చేయుటకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సిఇఓ సీత శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ రిజర్వు బ్యాంకు అనుమతించిన కొత్త బ్రాంచీలను భువనగిరి, నల్లగొండ (2వశాఖ), నాగర్ కర్నూల్, వనపర్తి, నకిరేకల్, కోదాడ, బడంగ్ పేట్, జనగంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఖాతాదారులకు మరింత సేవలు అందిస్తామని అన్నారు. ఈ కొత్త శాఖలతో కలుపుకొని బ్యాంక్ మొత్తం 22 శాఖలుగా విస్తరించనున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్ కర్నాటి బాలసుబ్రమ ణ్యం ఏలె హరిశంకర్ సూరెపల్లి రమేష్ రాపోలు వేణు గుండుకావ్య మధు కర్నాటి భార్గవి కొండమడుగు ఎల్లస్వామి బిట్టు భాస్కర్ మక్తాల నర్సింహ బ్రంచ్ మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 23న భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనం

### - భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి):** ఈనెల 23న కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల ప్రస్తుత ఎస్ఆర్ఎం యుపిఎస్ పాఠశాల (పాత కోదాడ పబ్లిక్ స్కూల్) నందు భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరుగుతుందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసి స్టెంట్ గా ప్రమోషన్ పొందిన తెలుగు హిందీ పండితులకు మరియు హిందీ తెలుగు స్కూల్ అసి స్టెంట్ నుంచి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వారికి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి కాంతి కుమార్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుందని పదోన్నతి పొందిన స్కూల్ అసి స్టెంట్లు భాషోపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నిరుపేద మహిళా కుటుంబానికి అండగా నిలిచిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**అడ్డగూడూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాలెంల మహేందర్ మాతృమూర్తి బాలెంల సుగుణమ్మ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు బాలెంల సుగుణమ్మ ని పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. తదనంతరం 5, వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అడ్డగూడూరు పిఎ సిఎస్ చైర్మన్ కోప్పుల నిరంజన్ రెడ్డి, అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మన గోటి జోజీ, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, కేసరపు శ్రీనివాస్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మేకల పవన్, వెల్దేవి గ్రామ శాఖ అధ్యక్షులు మట్టిపెల్లి గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలెంల సురేష్ ,జనార్ధన్, నరేష్, మందుల సోమన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలెంల జీవన్, పోలెపాక ఉపేందర్, ఉదుగు మల్లేశ్ ,నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని విమర్శిస్తే సహించేది లేదు

### - మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి):** కోదాడ,ఫిబ్రవరి 20:తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల పైన అబద్ధపు ప్రచారాలు చేస్తే సహించేది లేదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపమ్మ సుధీర్ హెచ్చరించారుగురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో మెంబెర్స్ కలిసి సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల నుండి కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి జీవితాలను అంకితం చేసి ఎక్కడ అవినీతి లేకుండా నీతి నిజాయితీగా రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేసింది,ఇప్పుడు అభివృద్ధి చేస్తుంది మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలని అన్నారు.గెలిచిన ఏడాది లోపే 1200 కోట్ల రూపాయలతో తాగునీరు,సాగునీరు రోడ్లు,డ్రైనేజీ,కాలువలతో పాటు పలు అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నది ఎమ్మెల్యే పద్మావతి అని అన్నారు.ఎమ్మెల్యే పైన నిరూపించలేని ఆరోపణలు చేసి వ్యక్తిగత సోషల్ మీడియా ద్వారా నోటికి వచ్చినట్లు మంత్రి,ఎమ్మెల్యేల పైన ఎవరైనా తప్పుగామాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలను,వ్యాపారాలను,ఉద్యోగాలు చేసుకునే విధానం గా సూపరి పరిపాలన అందిస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి కే దక్కిందన్నారు . మంత్రి ఎమ్మెల్యేలకు కుల పిచ్చి మత పిచ్చి లేదని వారికి కేవలం అన్ని వర్గాలను అభివృద్ధి చేయటం ప్రజలకు మేలు చేయడం తప్ప మరేది తెలియదన్నారు. కులాల వైపు ప్రజలు నిలబడరని కేవలం అభివృద్ధి వైపే నిలబడతారని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గారి గెలుపుతో నిరూపితమైందన్నారు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బషీర్,మల్లు వెంకట్ రెడ్డి, గునుగుంట్ల శ్రీనివాస రావు,పొలంపల్లి వెంకటేశ్వర్లు,రాపాలి శ్రీను,చింతకుంట్ల సూర్యం,తమ్మనబోయిన వీరబాబు,జొన్నలగడ్డ మణెమ్మ,దొంగల నాగ వేణు,పోతుగంటి అభిరామ్ పాల్గొన్నారు.

## అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గా నిమ్మనగొటి జోజీ ఎన్నిక



**అడ్డగూడూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చౌల్లరామారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిమ్మనాగోటి జోజి ని నియమించడం జరిగిందని, అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంలో ముందంజలో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకూ నియోజకవర్గంలో 1300 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గత ప్రభుత్వం బిక్కేరుపై వదిలిపెట్టిన ఏడు చెక్కు డ్యామ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి చేశామని తెలిపారు. 13 కోట్లతో అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేశామని, ఈ ఏడాది అన్ని గ్రామాల్లో 14 కోట్లు తో మిగిలిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రైతులు బాగుండాలని వారి పంటలు బాగా పండాలని బిక్కేరులోకి గోదావరి నీళ్లు తెచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ వృద్ధాప్య పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపడతామని అన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నిమ్మనగోటి జోజి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడు గా నియమించినందుకు ఎమ్మెల్యే సామేలు కు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అడ్డగూడూరు మండల మహిళ విభాగ అధ్యక్షురాలుగా బొమ్మగాని అంజమ్మ, పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, రాష్ట్ర టీపీసీసీ నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో పాపం ఆదుకోండి నిరుపేద కుటుంబని

**నాగారం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి.** అ ధత్వం ఇద్దరు ( అక్క చెల్లెలు) జీవితం పూర్తిగా అంధకారం అవడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వారి తీరు ను చూస్తే ఎవరికైనా కడుపు తరుక్కుపోతుంది. ఈ దీన గాధ గురించి తెలుసుకోవాలంటే సూర్యాపేట జిల్లా నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలోకి వెళ్లాలి. నాతి రమేష్ – రాణి దంపతులు రెక్కాడితే కానీ డొక్కాడనీ నిరుపేద కుటుంబం, వీరికి సునిత నవ్య ఇద్దరు కూతుళ్లు, నరేష్ కుమారుడు ఉన్నారు. పుట్టుకతోనే సునీత, నవ్య లకు అందత్వం వారి జీవితానికి పెను శాపంగా మారింది. వాళ్ళిద్దరూ ప్రపంచాన్ని చూడలేని దౌర్భాగ్య స్థితి, తండ్రి రమేష్ ఇసుక లారీలకు ఇసుక ఎత్తే కూలి పనులు చేసే క్రమంలో నరాలు సత్తికిలబడిపోయి పక్షవాతం బారిన పడ్డాడు. తల్లి రాణి హైదరాబాదులో ఇరుగు పొరుగు ఇండ్లలో పాచి పనులు (కూలి పనులు)చేసు కుటుంబాన్ని నడిపేది, ఇటీవల కాలం కన్నీరై చేయడంతో, రాణి కడుపులో క్యాన్సర్ కంతి (గడ్డ) ఏర్పడముతో ఆపరేషన్ అత్యవసరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు. కుటుంబం గడవడమే అష్ట కష్టంగా ఉన్న తరుణంము లో ఆపరేషన్ అయ్యే ఖర్చు తాను భరించలేనని దిగులుతో రాత్రింపగళ్ళు నిద్రపోకుండా పదేపదే ఆలోచించసాగేది. అనుకోకుండా ఒక రోజు రాత్రి విధి వక్రీకరించడం తో రాణి గుండెపోటు కు గురై మృత్యువాత పడింది. కుటుంబం పెద్దదిక్కు రమేష్ పక్షవాతం కు గురియే అచేతన స్థితిలో ఉండడం, అక్క చెల్లెలు అంధకారము లో ఉండటముతో ఇప్పుడు ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కి వెళ్లిపోయింది. చివరికి తల్లి కి దినకర్మలు చేయలేని స్థితిలో ఉన్నారు. మనసున్న



మహారాజులు , పెద్దలు ఈ నిరుపేద కుటుంబానికి సహాయం చేసి ఆపన్న ఆస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాన్నికి సహాయం చేసి అందురాలను ఆదుకోండి..

ఫోన్ pay, gogle pay 6309882351

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ నెంబర్ 41122189684....

## మునిపంపుల పిహెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ

**రామన్నపేట, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి** ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి డి ఎం హెచ్ ఓ మనోహర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పి హెచ్ సి లోని మందుల నిల్వ, ల్యాబ్ టెస్టింగ్, పలు రికార్డులను పరిశీలించారు. వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించాల్సిన వైద్య సహాయంపై సూచనలు, సలహాలను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలను పెంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లకుండా మోటివేట్ చేయాలని అన్నారు. అనంతరం ఇంద్రపాలనగరం, కక్కిరేణి సబ్ సెంటర్ లను తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్విని కుమార్, సి హెచ్ ఓ చంద్రకళ, ఆరోగ్య బోధకుడు గోపాల్ సూపర్వైజర్ వాణిశ్రీ, ఎం. ఎల్. హెచ్. పి లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రేమించి మోసం చేసి మరో యువతితో పెళ్లికి సిద్ధమైన కానిస్టేబుల్ నాగరాజు

- ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని ఇప్పియ్యకుండా మోసం
- వేరే అమ్మాయిని చేసుకొని ఇద్దరు పిల్లలు అయిన తర్వాత నిన్ను చేసుకుంటానని ఎగతాళి
- కట్నం కోసం వేరే యువతతో పెళ్లి
- ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం



**నాగారం ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి.** గత మూడు సంవత్సరాల నుంచి తనను ప్రేమించి తాను లేకుంటే జీవించలేనని ఎన్నెన్నో మాయమాటలు చెప్పి ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మని మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు ఓ కానిస్టేబుల్. ఇది తెలిసిన ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. యువతి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురంగ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేటలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని తన వెంటపడి నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి ప్రేమించినట్లు చెప్పాడు. ఈ నేపథ్యంలో అప్పటి నుండి ఒకరిని చూడకుండా ఒకరు ఉండలేకపోయారు. యువతి పలుమార్లు నాగరాజుతో మనం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అనగా ఇప్పుడెందుకు తొందర నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా కొన్ని డబ్బులు ఖర్చవుతాయి అని చెప్పి తన దగ్గరి నుంచి లక్ష యాభై వేలు డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కొన్ని రోజులు ఆగమని యువతిని మభ్యపెడుతూ వచ్చాడన్నారు. ఈ క్రమంలో మరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి మూడు రోజుల క్రితం ప్రియుడి ఇంటికి చేరుకోగా ఊర్లో పండుగ ఉంది అయిపోయిన తర్వాత గురువారం మాట్లాడదామని నాగరాజు తల్లిదండ్రులు పెద్దమనుషుల సమక్షంలో చెప్పడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో పలుమార్లు కట్నం కింద భూమి రాసిస్తారా, ఎన్ని లక్షలు ఇస్తారు అని అడిగాడని, మేము కట్నం ఎక్కువ ఇవ్వలేమని కట్నం కోసమే వేరే అమ్మాయిని పెళ్లి చేసుకొని నన్ను మోసం చేశాడని యువతి తన గోడును వినిపించారు. ఈ క్రమంలో ప్రియురాలు పంపించిన అమౌంట్ తాలూకా వివరాలు ఫోన్లో డిలీట్ చేశాడని అన్నారు. ప్రియురాలు నన్నెందుకు పెళ్లి చేసుకోవని గట్టిగా నిలదీయడంతో ఫస్ట్ వేరే అమ్మాయిని పెళ్ళి చేసుకొని ఆమెకి ఇద్దరు పిల్లలు అయిన తర్వాత నిన్ను చేసుకుంటా అని చెప్పి చులకనగా మాట్లాడాడని అన్నారు. ప్రియుడి కుటుంబ సభ్యులు చెప్పిన మాట ప్రకారం గురువారం ప్రియుడు ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తోంది. తీరా ఊరు పెద్ద మనుషులు ప్రియుడు నాగరాజుతో మాట్లాడితే నేను పెళ్లి చేసుకున్నాను అని వేరే యువతితో పెళ్లి చేసుకున్న ఫోటోలు పంపించి మానసికంగా అవమానించారు. నాగరాజు మామ అయిన రాంపక నారాయణ నాగరాజు బావ అయిన రాంపాక మనోజ్ కలిసి ఇదంతా నడిపిస్తున్నారు. రాంపాక మనోజ్ ఎర్రబెల్లి దయాకర్ దగ్గర పీఏగా చేస్తున్నానని చెప్పి నాకు జాబ్ ఇప్పిస్తానని ఇప్పియ్యకుండా నా దగ్గర నాగరాజు ద్వారా డబ్బులు తీసుకొని నమ్మించి మోసం చేశారు. ఇలాంటి అన్యాయం మరి ఏ ఆడపిల్లకు జరగకుండా కానిస్టేబుల్ నాగరాజు పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మాకు తగిన న్యాయం చేయాలని ప్రియురాలు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



# స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో జలాదివాసం




**హాలియా,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి)** స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు గురువారం స్వామివారి జలాదివాస కార్యక్రమం నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్,త్రిశతాధిక ప్రతిష్టాచార్యుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వితీయ కాలయాగ శాలార్చన, నిత్య హెూమములు, ప్రతిష్టామూర్తులకు లక్షోద్ధారణ, అష్టమూర్తిగా స్వప్నం,108 కళాశాలచే స్వామివారికి కళశాభికం శోభాయమానంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేద పారాయణం బింబశుద్ధి పురస్కృత జలాధివాసం,పుణ్య వాహచనము, నిత్య విధులు,సోమనాథ పూజ, యాగి యోగేశ్వర పూజ, ఆదివాసాంగ హెూమములు, నీరాజనం మంత్ర పుష్కములు, నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్,కార్యదర్శి వర్కాల సుధాకర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త చిట్టి ప్రోలు యా దగిరి, పెలపూడి బాలకృష్ణ,గౌని రాజా రమేష్ యాదవ్,కాకునూరి చిరనారాయణ,రామాంజి రెడ్డి,చెన్ను వెంకట్ నారాయణ రెడ్డి,కొమ్మనబోయిన శేఖర్ గౌడ్,వద్దే సతీష్ రెడ్డి,నెర్మటి వెంకట్ రెడ్డి,వీరమల్ల శ్రీనివాస్ కృష్ణయ్య,సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ,మిట్టపల్లి శ్రీనివాస్,బందిలి పెద్ద సైదులు, మంచుకొండ శ్రీనివాస్,మధు భాస్కర్ రెడ్డి,పూజారులు రమణ శర్మ, వెంకటాచార్యులు,గోవర్ధన రాఘవాచార్యులు,భీష్మాచారి, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# రాజపేట తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

**రాజాపేట, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** రాజపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఫిర్యాదులు చేసేందుకు ప్రత్యేక బాక్సును ఏర్పాటు చేశారు. ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ఈ బాక్స్ ను తాసిల్దార్ కార్యాలయం ప్రవేశ మార్గంలో ఏర్పాటు చేశారు. తహసిల్దార్ ల గూగుల్ సమావేశంలో వీరారెడ్డి ఇట్టి ఆదేశాలు జారీ చేయగా, ప్రతి శనివారం ఫిర్యాదుల బాక్సులోని ఫిర్యాదులను తీసుకొని ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసి అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూడా ఫిర్యాదులను పంపనున్నట్లు, పరిష్కారం కోసం సంబంధిత శాఖల వారికి అందజేసి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి చెప్పారు. ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు సంతోషకరమని, బాక్స్ లో వేసిన ఫిర్యాదులకు స్పందించి చర్యలు తీసుకుంటే రైతులు, ప్రజలు అభినందిస్తారని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తెలిపారు.




# తెలుగు రాష్ట్రాలలో మొదటి స్థానం సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి




**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** మల్లేపల్లి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 7వ తరగతి విద్యార్థి అరుణ్ తేజ (ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఐఐటి) (2024-2025) వాళ్ళు నిర్వహించిన 7వ తరగతి పరీక్షలో ఐఐటి రాష్ట్ర విభాగంలో మొదటి స్థానం సాధించాడు. రెండు తెలుగు రాష్ట్రాలు ఈ పోటీ పరీక్షలో పాల్గొనగా శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్, కొండమల్లేపల్లి బ్రాంచ్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించాడు. ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థి పట్ల పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కట్ట వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**వలిగొండ,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి ):** మండలంలోని గొల్లేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి సౌజన్యంతో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో గురువారం మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో, డోలు వాయిద్యాలతో, శివసతులతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి, గ్రామ దేవతలకు నైవేద్యంతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నాభిశిల (బొడ్రాయి) కి గ్రామ ప్రజలు జలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారికి, బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్, సద్ది సందీప్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, నూతి రమేష్, పలుసం సతీష్,గంగా పురం దైవాధీనం, బాతరాజు బాల్ నర్సింహా, చెరుకు శివయ్య, గరిసె రవి, మంగలారం వెంకట్ రెడ్డి, జోగు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గంజి రమేష్



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి20 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని లింగోటం గ్రామానికి చెందిన గంజి రమేష్ నీ నార్కట్ పల్లి మండల పద్మశాలి అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. అనంతరం నియామక పత్రం నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పుట్టబోతుల సత్యనారాయణ నియామక పత్రం ఎల్లారెడ్డిగూడెం పద్మశాలి సంఘ అన్న సత్రంభవనంలో మీటింగ్ ఏర్పాటు చేసి నియామక పత్రం అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతను నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం నియమావళి లోబడి పద్మశాలి ఐక్యత సంక్షేమం అభివృద్ధి కోసం సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూభద్రతతో పాల్గొని సంఘ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సత్యనారాయణ జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పెండం ధనంజయ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ ఫొటోకి పాలాభిషేకం చేస్తున్నరాజపేట ఆర్యవైశ్యులు



**రాజాపేట, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** ఢిల్లీ సీఎం గా రేఖాగుప్తా ను నియమించడంతో రాజపేట మండలం ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం భారత ప్రధాని మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో రాజపేట పట్టణ కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి బిజెపికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్, కోశాధికారి బెజగం చంద్రశేఖర్, ఉప్పల శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బుడమ సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు, నంగునూరు కిష్టయ్య తదితరులు పాలాభిషేకం చేశారు. అంతకుముందు నంగునూరు కిష్టయ్య జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన :: జాంబవ మహాసేన నిర్నెముల



**రామన్నపేట ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి** రామన్నపేట మండలం నిర్నెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం అకాల మరణం పొందింది నోముల స్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన , ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూసూఫ్ గూడ ఆర్ సి ఐ నోముల నర్సయ్య , నోముల యాదగిరి, నోముల సుదర్శన్, చిప్పలపల్లి రవీందర్, నోముల మల్లేష్, నోముల స్వామి, ముత్యాల శివ, నోముల శ్రీరాములు, నోముల పతాప, చిప్పలపల్లి లక్ష్మయ్య, చిప్పలపల్లి రామచంద్రం, నోముల నరసింహ, నోముల లింగయ్య, నోముల విష్ణు, నోముల పర్వతాలు, చిప్పలపల్లి నరసింహ, నోముల నరసింహ, నోముల లింగస్వామి, నోముల చిరంజీవి, చిప్పలపల్లి రాములు, నోముల మురళి, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజెపి అభ్యర్థిని గెలిపించండి

**- సూర్యాపేట జిల్లా ఎన్నికల ఇంచార్జి గార్లపాటి జితేంద్ర**



**మోతె ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ):** ఉమ్మడి నల్గొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా బిజెపి అభ్యర్థిని గెలిపించాలని విస్తృతంగా ప్రచార కార్యక్రమలు చేస్తున్న సందర్భంలో భాగంగా సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం మండల అధ్యక్షుడు బుక్యా శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమనికి ముఖ్యలుగా హాజరైన సూర్యాపేట జిల్లా ఎన్నికల ఇంచార్జి గార్లపాటి జితేంద్ర కుమార్ మాట్లాడుతూఉపాధ్యాయ సమస్యల పరిష్కారనికి బిజెపి కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు..రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ముందు రోజుల్లో బిజెపినే తెలంగాణకి శరణ్యమని చెప్పారు.. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ ఇంచార్జి బొలిశెట్టి కృష్ణయ్య,అసెంబ్లీ కన్వీనర్ కనాగల నారాయణ,రాష్ట్ర నాయకురాలు సులోచన,జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీను నాయక్,మండల అధ్యక్షుడు శంకర్ నాయక్,ఉప్పుల రామచంద్రయ్య,కోడిశె వెంకన్న,రంగ,సైద నాయక్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ధార్ గ్యాంగ్ లీడర్..

# మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్

**- అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ప్రధాన నిందితున్ని అరెస్టు చేసి 100 శాతం రికవరీ చేసిన నల్లగొండ పోలీసులు**

**- ప్రధాన నిందితుడు అరెస్ట్, మరో ముగ్గురు పరారీ**




**నార్కట్ పల్లి ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ):** ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాలు కేసు నమోదు అయ్యాయి. నిందితుడు అశ్రఫ్ వద్ద నుండి 25 లక్షల నగదు మరియు కారు నెంబరు mp-09- 9680 గల కారును స్వాధీనం చేసుకున్నారు.( మొత్తం విలువ రూ. 35,00000/-) నల్లగొండ జిల్లా నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ ట్రావెల్ బస్సులో నుంచి 25 లక్షల రూపాయలు దొంగిలించి పారిపోయిన దార్ గ్యాంగుకు చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అశ్రఫ్ ఖాన్ ను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అరెస్టు చేశామన్నారు. 9వ తారీఖున చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయత్నిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాదులోని మౌరిటిక్స్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డికి సంబంధించిన వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకు వెళుతున్న గా. ఇట్టి బస్సు నార్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పూజిత హొటల్ వద్ద ఉదయం తొమ్మిది గంటల అల్పాహారం కొరకు ఆపగా కిందకు దిగి మూత్ర విసర్జన చేసి వచ్చేసరికి తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు నార్కట్పల్లి సిఐ నార్కట్పల్లి ఆధ్వర్యంలో 4 బృందాలు సిసిఎస్ నల్గొండ రెండు బృందాలను ఏర్పాటుచేసి పూజిత హొటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్యాక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగులు తీసుకొని కిందికి వచ్చి కార్లో హైదరాబాద్ వైపు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ సీసీ కెమెరాల ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటోలను గుర్తించి అన్ని క్రైమ్ టీమ్లకు పంపగా పాత నేరస్తుల ఫోటోలతో సరి సరిపోల్చగా వీరు మధ్యప్రదేశ్ కు చెందిన దార్ గ్యాంగ్ గా సిసిఎస్ పోలీసులు గుర్తించి, సిసిఎస్ సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన్ గిరి, రబ్బాని, పుష్పగిరి, సత్యనారాయణలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ లోని దార్ జిల్లాలో మనవార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుడిని పట్టుబడి చేసి అతని వద్ద నుండి 25 లక్షల రూపాయలు ఒక కారు, స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేసి ఈరోజు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా.. నిందితుల వివరాలు ఇలా వివరాలు.. 1. మహమ్మద్ అస్రఫ్ ఖాన్ తండ్రి ముల్తాన్ షేక్ హాజీ రోషన్ ఖాన్, వయసు 42 సంవత్సరాలు. కుల ముస్లిం, వృత్తి వ్యవసాయం/- కూలి, నివాసం రాళ్ల మండల్ కేరాఫ్ కేధ్వ జాగీర్, మన్వర్ తాలూకా, బార్ డిస్టిక్, మధ్యప్రదేశ్ రాష్ట్రం. 2. లైబ్ ఖాన్ తండ్రి సిరాజ్( పరారీ లో)3. అక్రమహాన్ తండ్రి జుమ్మా ( పరారీ లో)4. మహబూబ్ ఖాన్ తండ్రి శం షేరు ( పరారీ లో) పైన తెలిపిన నిందితులు విలాసాల అలవాటు పడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలి అనే అలవాట్లో పడి, అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని, దొంగతనాలు చేయడం మొదలుపెట్టి, ఇలా సొంత రాష్ట్రంలో అనేక దొంగతనాలు చేసి జైలుకు వెళ్లడం జరిగిందని, సొంత రాష్ట్రంలో దొంగతనాలు చేస్తూ పోలీసులకు ప్రతిసారి పట్టుబడి చేసి జైలు పంపుతుండడంతో అక్కడ కాకుండా వేరు రాష్ట్రాల్లో దొంగతనాలు చేస్తే పోలీసులు పట్టుకోలేరని నిర్ణయించుకుని, ఇట్టి దొంగతనాల్లో భాగంగా హైవే రోడ్ల వెంబడి ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉండే పెద్ద పెద్ద హొటల్ దగ్గర ఆగి అక్కడే వచ్చే కి వచ్చే ట్రావెల్ బస్సులను గమనిస్తూ బస్సులోని ప్రయాణికులు టిఫిన్ చేయడానికి బస్సు దిగాని బస్సులోకి ఎక్కి తనిఖీ చేసి దొంగతనం చేస్తున్నారన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖు నా నార్కట్పల్లి పోలీస్ పరిధిలో హైవే పక్కన ఉన్న పూజిత హొటల్ వద్దకు ఉదయం 9 గంటలకు సమయంలో ట్రావెల్ బస్సు రాగా అట్టి బస్సులోని ప్రయాణికులు తమ లగేజీని బస్సులోనే ఉంచి టిఫిన్ కోసం బస్సు దిగడం గమనించి, బస్సులో ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా అందులో ఉన్న డబ్బులు ఉండడం గమనించి వెంటనే అట్టి బ్యాగులోని డబ్బును వీరి బ్యాగులు వేసుకొని దిగి కారులో హైదరాబాద్ మీదుగా మధ్యప్రదేశ్లో వారి స్వగ్రామాన్ని కి వెళ్ళగా ప్రత్యేక బృందాల ద్వారా అక్కడికి వెళ్లి అక్కడి పోలీస్ అధికార సహకారంతో పట్టుబడి చేసి 25 లక్షల రూపాయలు, ఒక కారు, స్వాధీనం చేసుకొని నేడు వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. గతంలో నిందితుడు అస్రఫ్ పై పూణే ( మహారాష్ట్ర) మరియు ఇండోర్ జిల్లాలోని సిమ్ రోల్ పోలీస్ స్టేషన్లో దొంగతనానికి మన వార్ పోలీస్ స్టేషన్లో దాడికి సంబంధించిన నేరాలు నవోదయాయి. సూళ్లూరు పేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కేసు నమోదు అయ్యాయి, ఇంకా పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుందని ఇట్టి కేసును నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి గారి పర్యవేక్షణలో చేదించిన సిసిఎస్ సీఐ జితేందర్ రెడ్డి, నార్కట్పల్లి సీఐ కె నాగరాజు, ఎస్సైలు డి క్రాంతి కుమార్, వెంకటరెడ్డి సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి కానిస్టేబుల్ సత్యనారాయణ గార్ల జిల్లా ఎస్పీ అభినంది రివార్డును ప్రకటించారు.

## సమన్యాయంతో కలుపుకు పోయేమనస్తత్వం ఉత్తమ్ దంపతులది

**సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి**

**ఇకనైనా నీ బుద్ధి మార్చుకోవాలి**


**కాంగ్రెస్ బీసీ నాయకులు తీవ్ర హెచ్చరిక**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** కోదాడ బీసీ నాయకులను మోసం చేశారంటూ పొడుగు హుస్సేన్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ పై కాంగ్రెస్ బీసీ నాయకులు అతనిపై ధ్వజమెత్తారు..గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కోదాడను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో కోదాడను అగ్రగామిగా నిలుపుట కొరకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అలాంటి వారిపై కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ, వారి మనోభావాలను దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులమే వారికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. ఉత్తమ్ దంపతులపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక కార్యకర్త పేరుతో జనాన్ని మోసం చేసేది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజవర్గాల్లో బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీలకు సముచిత స్థానం ఉందంటే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గార్ల చొరవ కాదా అని అన్నారు. అన్ని కులాలను మతాలను వర్గాలను కలుపుకుంటూ అభివృద్ధి ఆశయంతో నియోజవర్గంలో శాంతియుతంగా ప్రజలు జీవిస్తుంటే కులాల పేరుతో విమర్శలు చేస్తే జనమే సహించరని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో చింతలపాటి శ్రీనివాసరావు, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, ఒంటిపులి వెంకటేష్,పార సీతయ్య, కట్టెబోయిన శ్రీనివాస్ రావు, సుందరి వెంకటేశ్వర్లు, దేగ కొండయ్య, సైదిబాబు, పిండం వెంకటేశ్వర్లు, గుండెలు సూర్యనారాయణ, తిపిరిశెట్టి రాజు, డైరెక్టర్ సూర్యం, సత్యనారాయణ, షరీఫ్,నాగిరెడ్డి,కోటయ్య,ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి శశి కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సుధాకర్ రెడ్డి స్రవంతిల కుమారుడు మామిడి శశి కుమార్ రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా జరిగాయి. తదంతరం మండల పరిధిలోని అక్షర అనాధ మరియు వికలాంగుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొమ్మన బోయిన మల్లేష్ యాదవ్, కొమురెల్లి సత్తిరెడ్డి, జీడి మడ్ల చలపతి రెడ్డి, దాసరి శివ, ఐలయ్య, శంకర్, మేక నర్సిరెడ్డి, సిలువేరు రామలింగయ్య పాల్గొన్నారు.



# వాట్సప్ వైద్యం వ్యక్తి మృతి

- అక్కడ ఆర్ఎంపీలే ఎంబిబిఎస్ డాక్టర్లు
- ఇంజక్షన్ రియాక్షన్ తో వ్యక్తి మృతి
- వైద్యుడు లేకుండానే కాంపౌండర్ల వైద్యం
- విరోచనాలతో అస్వస్థతకు గురై మృతి
- ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన






**కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** వైద్యుడు లేకుండానే కాంపౌండర్ లు వైద్యం చేయడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం చోటుచేసుకుంది. హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన గూడెపు నాగేశ్వరావు (48) అనే వ్యక్తి అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చారు. మొదట వైద్యుడు పరిశీలించిన అనంతరం స్కానింగ్ రక్తపరీక్షలకు ప్రిఫర్ చేశాడు. ఈ క్రమంలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో రిపోర్టులను సదరు కాంపౌండర్లు చరవాణి ద్వారా వాట్సాప్ కు పంపించడంతో డాక్టర్ వాట్సప్లో పంపించా నేపథ్యంలో డాక్టర్ ఇంజక్షన్ ఇచ్చే ట్రీట్మెంట్ చేయవలసిందిగా చెప్పడంతో, కాంపౌండర్లు ఇంజక్షన్ చేయడంతో వికటించి విరోచనాలతో మృతి చెందినట్లుగా బంధువుల ఆరోపిస్తున్నారు. కానీ సీరియస్ గా ఉంది వేరే హాస్పటల్ కు తరలించమని బంధువుల తెలపడంతో వారు పట్టణంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నాగేశ్వరరావు దగ్గుతూ బాధపడుతూ పట్టణంలోని శ్యామల నర్సింగ్ హెూమ్ కు వైద్య చికిత్స నిమిత్తం వచ్చాడు అతన్ని డాక్టర్ పరిశీలించి ఆసుపత్రి నుంచి వెళ్ళిపోయ శ్యామల నర్సింగ్ హెూమ్ లోని సిబ్బంది ఓవర్ డోస్ ఇంజక్షన్ ఇవ్వడంతోనే నాగేశ్వరరావు మృతి చెందాడని అతని బంధువులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న మృతుని బంధువులు వైద్యశాలకు తరలివచ్చారు హాస్పిటల్ తరఫున వచ్చిన నాయకులు మృతుని బంధువులు అతని కుటుంబానికి ఆదుకునే విధంగా చూడాలని రాత్రి వరకు చర్చలు జరుపుతున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఆసుపత్రికి వెళ్లి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు.

## ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగుతాయి: శంకర్ నాయక్



**నాంపల్లి, ఫిబ్రవరి,20(ప్రజా జ్యోతి):** ఏ ప్రభుత్వం చేయలేని సాహసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని డిసిసి కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముందు గురువారం నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేని సాహసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, ప్రజా సంక్షేమ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, అలాగే రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ కింద 21వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేసిందన్నారు. భారతదేశ చరిత్రలో ఎవరు చేయలేదన్నారు. ఒక జిల్లాలో చూసినట్లయితే రెండు లక్షల 46 వేల మందికి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని అన్నారు. గడీల పాలన అంతమై ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందన్నారు. ప్రజా సంక్షేమం పథకాలైన రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలలో ఇప్పటికి అర్హులైన వారికి రూ. 6 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ ఆరు పథకాలను అమలుపరచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. ప్రభుత్వం ప్రజల పట్ల ప్రజాపాలన కొనసాగిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. నిరుద్యోగులు రోడ్లెక్కకుండా వివిధ ప్రభుత్వ విభాగాల్లో ప్రభుత్వం 60వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ జారీ చేసి ఉద్యోగాలు కల్పించిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సమగ్ర కులగణన కుటుంబ సర్వే చేపట్టి పూర్తి చేసిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాంపల్లి హనుమంతు, దామెర మాజీ సర్పంచ్ దామర యాదగిరి, రాందాస్ తండా మాజీ సర్పంచ్ నీలా రవి నాయక్, నాంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మండల యాదవ సంఘం నాయకులు పంగ కొండయ్య,మాజీ ఎంపీటీసీ అన్నెపాక సరితా కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్, నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు




**నకిరేకల్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాటికల్ గ్రామంలో ఛారిటబుల్ ట్రస్ట్, వృద్ధాశ్రమంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ను గురువారం ప్రారంభించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని కోరారు ఈ శిక్షణ రెండు నెలలు కొనసాగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రానికి దాతలు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ పి.యం.జె.యఫ్. లయన్ బాబూరావు ఘట్టమనేని, పి ఎం జె ఎఫ్ లయన్ గోలి అమరేందర్ రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.యం.జె.యఫ్. లయన్ డాక్టర్.వై.మోహన్ రెడ్డి, ఈ ప్రోగ్రాంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్ రావు, సెక్రెటరీ వై. యాదగిరి రెడ్డి, కోశాధికారి కందల లక్ష్మీనారాయణ రెడ్డి, లయన్స్, చాటర్ ప్రెసిడెంట్ కె. పాపిరెడ్డి, బి. రామ్ రెడ్డి, పోతుల రాములు, బి. కృష్ణమూర్తి, డాక్టర్, డి. సూర్య కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. ప్రకాష్ రావు, సెక్రెటరీ అండ్ సూర్యచంద్రరావు, చార్టర్ ప్రెసిడెంట్ లయన్స్ కందాల పాపిరెడ్డి, తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు, బి.మునిధర్ రావు, ఎర్ర శంభు లింగారెడ్డి, జి. నారాయణ, జి. అంజి రెడ్డి, వి.నారాయణరెడ్డి, జి. నారాయణ,నవ్య క్లబ్ అధ్యక్షులు ఎన్. రమాదేవి, సెక్రెటరీ డి. పద్మజ, ట్రెజరర్ వై. రఘు, ట్రైనింగ్ పొందు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుకు వెలుగునిద్దాం

**మఠంపల్లి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**

భాషే ప్రాణం భాషే అస్థిత్వం
విస్మరించకు తెలుగు భాష
వికసింపచేద్దాం తెలుగు భాష
మమకారం నిండినది తెలుగు భాష
తల్లి ఒడిలాంటిది తెలుగు భాష
అజరామరమైన అజంతా భాష
షడ్రుచుల సమ్మేళనం తెలుగు భాష
తెలుగు పాట తెనేలూరె ఊట
జానపద గీతికలు గేయ మాలికలు
పద్య మాధుర్యం విప్లవ గర్జనలు
సంస్కృతిని తెలిపెను తెలుగు
సాంప్రదాయపు పరవళ్ళు తెలుగు
నవరసాలు పలికే సిరుల భాష
తెలుగు
మాతృభాషనుజి
మించినది లేదు
మేలుకుందాము తెలుగు
మాట్లాడుకుందాము
తెలుగు భాషను
వెలిగించుకుందాము
మక్కువ చూపుదాం తెలుగు భాష పై
తేజస్సు పెంచుదాం తెలుగు భాషను
సాహిత్య సాగరమైన తెలుగు
భాషతో
జగతిని మేల్కొల్పుదాం

రచనజి
కర్ల శ్రీనివాస్
యం.ఏ.బి.ఇడి.టి.పి.టి
కవి గాయకుడు



## శివయ్య దర్శనానికై శివ స్వాములు

**తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )**

తుర్కపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ్వామీ ,శివాలయంలో శివ స్వాములు మండల కాల దీక్షను పూర్తిచేసుకొని గురువారం ఉదయం పెండేం నర్సింహులు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలోగురుస్వాములు పుట్ట కృష్ణ,పాముల వెంకటేశం, పెండేం నర్సింహ, ఆకుల రమేష్,గడ్డమిది రమేష్,పెండేం బాలరాజు, తరుణి శ్రీహరి,బొయిని రవీందర్,బండారి అశోక్,వల్లపూ అశోక్,తరుణి లహరి, మురళి తదితరులు శ్రీశైలం, కాశీ క్షేత్రాలకు బయలుదేరి వెళ్ళారు



### సీఎంఆర్ చెల్లించని రైస్ మిల్లులపై

# కఠిన చర్యలు

- మిల్లర్లు 9వేల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ను చెల్లించాల్సి ఉంది
- మార్చి 10 లోగా ఎట్టి పరిస్థితులలో
- చెల్లించాల్సిందే
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** సీఎంఆర్ చెల్లించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం ఆయన తన ఛాంబర్ లో సీఎంఆర్, బ్యాంకు గ్యారంటీ తదితర విషయాలపై పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2023– 24 రబికి సంబంధించి ఇంకా కొంతమంది రైస్ మిల్లర్లు 9000 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ను చెల్లించాల్సి ఉందని, మార్చి 10 లోగా ఎట్టి పరిస్థితులలో సీఎంఆర్ ను చెల్లించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పలుమార్లు సీఎంఆర్ విషయంలో హెచ్చరించినప్పటికి సీఎంఆర్ చెల్లించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు నిర్దేశించిన సమయంలో సీఎంఆర్ చెల్లించేలా పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దారులు సంబంధించిన రైస్ మిల్లులోనే ఉండి సిఎంఆర్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకు గ్యారంటీల పై సమీక్షిస్తూ రైస్ మిల్లుల సంఘం ఇదివరకే ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు గ్యారంటీని వెంటనే సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రానున్న సీజన్ సిఎంఆర్ కు సంసిద్ధం కావాలని ఆయన తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిసిఓ పత్యా నాయక్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

# నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** అసంపూర్తిగా ఉన్న చందంపేట గ్రంథాలయ భవనాన్ని పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సంచాలకులకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. గురువారం అదనపు కలెక్టర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేక అధికారి జె. శ్రీనివాస్ అధ్యక్షతన తన చాంబర్లో నిర్వహించిన నల్గొండ జిల్లా గ్రంథాలయ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. 2024 –25 సంవత్సరంలో గ్రంథాలయ సంస్థ ద్వారా చేసిన ఖర్చు, వచ్చిన రాబడులు, లైబ్రరీ సెస్, తదితర అంశాలపై చర్చించారు. వార్తాపత్రికలకు సంబంధించి రిజిస్టర్, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అలాగే ఆడిటింగ్ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లైబ్రరీలో వాచ్ మెన్ నియామకానికి సంచాలకుల అనుమతి కోసం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమణి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, వయోజన విద్యాశాఖ పిఓ మమత, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ముగిసిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందాలు

- హెూరాహెూరీగా సాగిన పశు బలప్రదర్శన
- విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన కమిటీ సభ్యులు



**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండాలో గురువారం ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పోటీలను కమిటీ సభ్యులు, తండ గ్రామ పెద్దలు నిర్వహించారు. దీంతో ఈ ఎద్దుల పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. పశు బలప్రదర్శనలో పాల్గొని గెలుపొందిన విజేతలకు తండా కమిటీ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ ముని నాయక్ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకే ఎద్దుల పోటీలను నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఈ పండుగ ఉత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలకు, ఉద్యోగస్తులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎడ్ల పందాలకు నల్గొండ, సూర్యాపేట, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి 8 జతల ఎడ్లు పోటీలో పాల్గొన్నాయని పేర్కొన్నారు. ఈ పందాలలో మొదటి బహుమతి రూ. 30,000 లను జక్కుల సహస్ర హుజురునగర్, రెండవ బహుమతి రూ. 25,000 లు సిద్ది మల్లీశ్వరి, మర్రివేముల గ్రామం, ప్రకాశం జిల్లా,మూడవ బహుమతి 20,000 లు సూర్య అశ్విత్, ఈశ్వర్ రెంటచింతల గ్రామం పల్నాడు జిల్లా, నాలుగవ బహుమతి రూ. 10,000 ఐతరాజు సత్యనారాయణ గుర్రంపోడు నల్గొండ జిల్లా, ఐదవ బహుమతి 5000 లు సంకూరి అనంతరాములు, గ్రామం సూరేపల్లి నల్గొండ జిల్లా కు చెందిన రైతులు నగదు బహుమతులను అందుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రభుదాస్, బాల, బానుచందర్, బాను, నాగేందర్, హరి, రమేష్, నరసింహ, రమేష్, బాలు, రంగాప్రభ, కుర్రలాలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలపై విద్యార్థులు అధ్యయనం చేయాలి డాక్టర్ బెల్లి యాదయ్య




**నకిరేకల్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** ప్రంపంచ వ్యాప్తంగా ఎన్నో అసమానతలు, అన్యాయాలు కొనసాగుతున్నాయని, వాటిపై విద్యార్థుల అధ్యయనం చేయాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య అన్నారు. గురువారం ఆ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం నిర్వహించిన ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా. బెల్లి యాదయ్య మాట్లాడారు. పెట్టుబడిదారుల గుత్తాధిపత్యం కింద సామాన్యులు, నిరుపేదలు ఎక్కడివాళ్లక్కడ అభివృద్ధి నమూనాల ముసుగులో దోపిడీకీ గురి అవుతున్నారు. కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ, ఉపాధి కోసం అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతికంగా స్థానికం నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఆయా వర్గాల పీడిత ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు అన్యాయాలు అసమానతలను విద్యార్థులు లోతుగా అధ్యయనం చేయాలని కోరారు. అనాదిగా మన దేశంలో అణగారిన వర్గాలు ఎదర్కొంటున్న పేదరికం, వలసలు, అవిద్య, నిరుద్యోగం, వివక్ష వంటి సమస్యలు ప్రజా చైతన్యంతోనే రూపుమారగలవని, అంతర్జాతీయంగానూ ధనిక దేశాలు ప్రాబల్యశక్తుల దురాగతాలు అన్నీఇన్నీకావని, ఇటీవల స్థానికేతరులపై అమెరికా పాల్పడుతున్న దారుణాలను చూస్తే అక్కడ ఎంత పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయ పిత డా. బి. ఆర్. అంబేడ్కర్, సంస్కర్తలు రామస్వామి నాయకర్,రామ్ మనోహర్ లోహియా, జగ్జీవన్ రాం, బిపి. మండల్, కాన్షీరాం వంటి మహానుభావుల పోరాటాల మూలంగా పరిస్థితుల్లో కొంత మార్పు అభివృద్ధి కనిపిస్తున్నప్పటికినీ, సంపూర్ణ సామాజిక న్యాయం కొరకు ప్రభుత్వాలు, మేధావులు మరింతగా పనిచేయాల్సివుందని అన్నారు. కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. హరిత సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాసాచారి, శంకర్, సతీశ్,శివశంకర్,శ్రీను,ఉపేందర్, నర్సింహాచారి కార్యాలయ సిబ్బంది వెంకన్న,సయ్యద్, సుదర్శన్,కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో పనులు చేయలేం

## గ్రామ పంచాయతీల నిర్వహణకు నిధులు విడుదల చేయాలి
## లేనట్లయితే మార్చి ఒకటి నుండి పనులు బంద
## పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు కాసిం
## రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏ కార్యాచరణకైనా సిద్ధమని ప్రకటన : డిపిఓ కు వినతి



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** జిల్లాలోని గ్రామపంచాయతీలలో గత ఆగస్టు నెల నుండి పెండింగ్ లో ఉన్న చెక్కుల చెల్లింపులు చేయాలని, గ్రామపంచాయతీ నిర్వహణ కొరకు నిధులను విడుదల చేయాలని జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు ఎస్.కె కాసిం డిమాండ్ చేశారు. నిధులు మంజూరు చేయని పక్షంలో మార్చి 1వ తేదీ నుండి సొంతంగా ఖర్చులు పెట్టి పనులు చేయలేమని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కమిటీ మేరకు జిల్లా కార్యదర్శి తో కలిసి గురువారం జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం పిలుపుమేరకు గత నెల 17న జిల్లా వ్యాప్తంగా అందరూ ఎంపీడీవో లకు వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో గత 12 నెలలుగా సర్పంచ్ ల పదవీకాలం అయిపోయిన తర్వాత గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలనలో ట్రాక్టర్ నిర్వహణ కోసం పెట్రోల్ బంకులలో లక్షల్లో అప్పు చేసినట్లు తెలిపారు. గ్రామంలో శానిటేషన్ పనులు, బ్లీచింగ్ పౌడర్ కోసం కూడా అప్పులు చేశామని,ఇక రోజువారి మంచినీటి సరఫరాకు బోర్ల రిపేర్లు, స్టార్ట్ రిపేర్లు, విధి దీపాలు ఏర్పాటుకు ఏజెన్సీలకు లక్షల్లో బాకీ చేయాల్సి వచ్చిందని, అంతేకాకుండా ఉపాధి హామీ నర్సరీకి సంబంధించి మట్టి కొట్టుట, సీడ్స్, నారు, షేడ్ నెట్ కు దాదాపు 20 వేల వరకు అదనంగా అప్పు చేయవలసి వచ్చిందని, విధి నిర్వహణలో ఏ పనులు చేయకపోయినా ఉన్నతాధికారుల నుండి షోకాజులు, మెమోలు తీసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, అయితే నిధుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. నిధులు మంజూరు కానట్లయితే ఆర్థికంగా డబ్బులు ఖర్చుచేసి పనులు చేయలేమని స్పష్టం చేశారు. కార్యదర్శుల రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం ఎలాంటి కార్యచరణ కైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# గత ప్రభుత్వం లో విద్యారంగం నిర్వీర్యం

## రాష్ట్ర బడ్జెట్ లో ఎంజియూకు వెయ్యి కోట్లు కేటాయించాలి
## నూతన విద్యావిధానం అమలు చెయ్యమని తీర్మానం చేయాలి
## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రాష్ట్ర బడ్జెట్లో మహాత్మా గాంధీ యూనివర్సిటీకి 1000 కోట్ల రూపాయల ను కేటాయించాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు చేయమని తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎఫ్ఎస్ఐ కమిటీ హాల్ లో ఎస్ఎఫ్ఐ 45వ మహాసభలు గురువారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నత విద్య పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించిందని, విద్యారంగా పూర్తిగా నిర్వీర్యమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విసి లను నియమించారు కానీ యునిర్సిటీ లకు కావాల్సిన నిధులు కేటాయించడం లో నిర్లక్ష్యం వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు. యునివర్సిటీ కావాల్సిన నిధులు లేక కోర్సులు ఎత్తివేస్తున్నారని అదోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుదని పేర్కొన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. త్యాగాల గడ్డపై 45వ జిల్లా మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకమని, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం మాజి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ రాష్ట్ర ఆఫీస్ భేరర్ శ్రీకాంత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుపాక కిరణ్, ఎంఏ సైఫ్, జిల్లా ఆఫీస్ భేరర్స్ కుర్ర సైదా నాయక్, బుడిగ వేంకటేష్, కొరె రమేష్, ముస్కు రవీందర్, సిరి, స్పందన, జగన్, జగదీష్, నవదీప్,సాయి, వీరన్న, సంపత్, యశస్వి, న్యూమన్, ఇద్ది రాములు, రాకేష్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

..



## అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత..




**చింతలపాలెం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను గురువారం చింతలపాలెం పోలీసులు పట్టుకున్నారు. చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రా లోని కాసరబాద్ ఇసుక రీచ్ నుండి దొండపాడు వైపు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ (ఏపీ 39 డబ్ల్యూ 2520) ను బుగ్గమాధవరం రోడ్డు లో పట్టుకున్నారు. సరైన అనుమతులు లేకపోవడంతో టిప్పర్ డ్రైవర్ మర్రి కొండలరావు ను అదుపులోకి తీసుకుని, వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా డాక్టర్ మోదాల మల్లేష్



**నకిరేకల్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** మండలం లోని పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పరిశోధకుడు డాక్టర్ మోదాల మల్లేష్ జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా ఎంపికయ్యారు. జంతుశాస్త్ర పరిశోధనలలో ఆయన చేసిన గణనీయమైన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. డా. మల్లేష్ పత్తి పంటలపై కీటకాల వైవిధ్యం పై పరిశోధన చేసినందుకు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. అంతేకాక మొక్కజొన్న, మినప పంటలలోని కీటకాలపై కూడా విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆయన పరిశోధన ఫలితాలు అనేక జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గల జర్నల్‌లలో ప్రచురించబడి శాస్త్రీయ వర్గాల్లో విశేష గుర్తింపు పొందాయి. పరిశోధనల ద్వారా వ్యవసాయంలో సుస్థిరత, పంటల పరిరక్షణకు దోహదం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగే డా. మల్లేష్ సాధన ఈ గుర్తింపుకు దారితీసింది. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఆటానమస్) నల్లగొండలో జంతుశాస్త్రం అధ్యాపకుడిగా సేవలు అందిస్తున్నారు. డాక్టర్ మల్లేష్‌ను సొసైటీ లైఫ్ మెంబర్‌గా ఎంపిక చేయడం పట్ల విద్యా, పరిశోధనా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

### -మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు



**మునగాల ఫిబ్రవరి, 20, (ప్రజా జ్యోతి)** మునగాల మండలం ముకుందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన కంప్యూటర్, ప్రింటర్ ను గురువారం మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి సహకారంతో ముకుందాపురం గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం ఆటో నీ ఏర్పాటు చేయడం, పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎంప్లాయిస్, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు హనుమంతరాజు, పందిరి బ్రాహ్మరెడ్డి, నర్రా ఎల్లా రెడ్డి, గ్రామస్తులు కోటిలింగం, అంజి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో.. రైతులను చైతన్యంలో

# వ్యవసాయశాఖ పాత్ర కీలకం

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిడమనూరు,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** వివిధ రకాల పంటల సాగులో రైతులను చైతన్యం చేయడంలో వ్యవసాయ అధికారుల పాత్ర కీలకమని, రైతులకు వచ్చే అదాయమే మాకు ముఖ్యమని, జిల్లాలో అధిక సాంద్రత పత్తి సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులకు అధిక సాంద్రత, పత్తి సాగు, వివిద రకాల పంటల సాగు పద్దతులు, యాజమాన్య పద్ధతులు, చీడ పీడల నివారణ చర్యలుపై వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు ఫీల్డ్ కి వెళ్లాలని, నేటి శిక్షణ కార్యక్రమంలో ఏమి నేర్చుకున్నారు.. ఏ విధంగా రైతులను చైతన్య పర్చుతారు అంటు అధికరులను అడిగి తెలుసుకున్నారు. సాదారణ పత్తి సాగుకు, అధిక సాంద్రత పత్తి సాగుకు ఉన్న తేడాలు రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం ఏలా పెరుతుందని శాస్త్రవేత్తలతో తెలుసుకున్నారు. వరి పంటపైనే ఆదార పడకుండా పంట మార్పిడి చేసే విదంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు చీడపీడలకు వాడే రసాయని ఏరువుల వల్ల వాతావరణానికి ఏలాంటి హని కలగకుండా చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. కొన్ని రసాయనిక ఏరువుల వల తినే అహారంపై సైతం ప్రభావం చూపి పలు రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని రసాయనిక ఎరువులు అధికంగా వాడకుండా చూసుకోవాలన్నారు. రైతులు, మహిళలు, పిల్లల సంక్షేమమే అత్యంత ముఖ్యమని, రైతుల అభివృద్ధికి అర్ధరాత్రి సమయంలో సైతం విధులు నిర్వహిస్తామన్నారు. ఎస్ఎల్బీసీ, ఉదయ సముద్రం సైతం నాహయాంలో పూర్తి చేయబోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కేవీకేలో గొర్రెలు, కొళ్లు, ఆవుల పెంపకం షెడ్లను పరిశీలించారు. వేరుశనగ పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవన్ కుమార్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ తోటల పెంపకానికి అధికారులు రైతులను ప్రోత్సహించాలన్నారు. ఆయిల్ పామ్ తోటలకు ప్రభుత్వం ద్వార అందించే సబ్సీడీలు సైతం గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమన్వయంతో ఉంటు రైతులకు వ్యవసాయంలో చేదోడు వాదోడుగా సలహాలు సూచనలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ లింగయ్య, డాక్టర్ రాజా గౌడ్, రాములమ్మ, జిల్లాలోని 'వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, కేవీకే సిబ్బంది, తదితరులు, పాల్గోన్నారు.



# మిర్చి రైతులను ఆదుకోవాలి

- గిట్టుబాటు ధర లేక మిర్చి రైతు ఇబ్బందులు
- చిత్తశుద్ధి లేని కేంద్ర ప్రభుత్వం
- వెంటనే గిట్టుబాటు ధర కల్పించాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ



**చింతలపాలెం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :** మార్కెట్ జోక్యం పథకం (ఎంఐఎస్) కింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ కోరారు. చింతలపాలెం మండలంలో గురువారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న మిర్చి రైతులను కలిసి వారి బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమీషన్ ప్రతిపాదనల మేరకు పంటలకు అయ్యే ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, మద్దతు ధరల ను గ్యారెంటీగా అమలు చేయడానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, ప్రభుత్వమే శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసి రైతుల మిర్చి పంటను నిల్వ చేసుకోటానికి వీలు కల్పించాలని రైతు సంఘాలు పోరాడుతున్నా కేంద్ర పాలకులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మిర్చి రైతులు ఆత్మహత్యలకు పాల్పడే విషమ పరిస్థితులు ఏర్పడినా కేంద్ర పాలకులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వానికి వెంటనే రాష్ట్ర పాలకులు లేఖ రాయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మిర్చి పంటను కొనుగోలు చేయడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంబాల శ్రీనివాస్, దొడ్డ వెంకటయ్య, అన్నెం పాపిరెడ్డి, మామిడి నరసయ్య, మామిడి వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, కోటమ్మ, ఉస్తెల నారాయణరెడ్డి, చింతిరాల రవి, రామారావు, అంకయ్య, వీరబాబు, అంకరాజు, జియాలుద్దీన్, తాళ్ళూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగుల పనివేళలో ఒకగంట వెసులుబాటు కల్పించడం పట్ల హర్షం.

మునగాల. **ఫిబ్రవరి. 20(ప్రజా జ్యోతి): –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసం మార్చి రెండు నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా ప్రభుత్వంలో వివిధ శాఖల్లో పని చేసే ఉద్యోగులు కాంట్రాక్టు ఉద్యోగులు టీచర్లు ఇతర సిబ్బంది ఉద్యోగులకి పని సమయం కంటే ఒక గంట ముందే ఇంటికి వెళ్లి వారి మతపరమైన కార్యక్రమాలను చేసుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తూ రంజాన్ నెల మొత్తం నాలుగింటికి ఇంటికి వెళ్లే విధంగా నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నికి కృతజ్ఞతలు తెలుపుతూ మునగాల మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు షేక్ పాషా హర్షం వ్యక్తం చేశారు



# ఘనంగా పెద్దగట్టు జన జాతర ముగింపు

- ఐదు రోజులు పెద్దగట్టుకు కులమతాలకు అతీతంగా జనజాతర
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా పెద్దగట్టు







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** బేరిల చప్పులతో, శివ సత్తుల విన్యాసాలతో, ఓలింగా నామ స్మరణతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు చివ్వేంల మండలం దురాజ్ పల్లిలో మాఘ మాసంలో ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన పెద్దగట్టు జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, చత్తిస్ ఘడ్ రాష్ట్రాల నుండి కులమతాలకు అతితంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు.

**దేవతమూర్తులతో కూడిన దేవరపెట్టే** జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం కేసారం నుండి దేవరపెట్టె తరలింపు. దీనినే అందనం పెట్టె, అందనపు సౌడమ్మ పెట్టె, లింగమంతుల స్వామి చౌడమ్మ పెట్టె అని పిలుస్తారు. మహబుబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన బైకాని వంశస్థుల ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో తంతు జరిపించారు. ఈ దేవరపెట్టెలో యాదవులు ఆరాదించే 33 దేవతా గణం ఉంటారు. వారౌడమ్మ, గంగ, యలమంచమ్మ, ఆకుమంచమ్మ, మాణిక్యమ్మ 5 గురు రాజులు, 5 చెంచులు భూమి నేడు, భూసాని వినాయకుడు, బ్రహ్మ, వారావ హతారం లింమంతుల స్వామి అంబారిపై పాపాణాక్షి నాగేంద్రుడు ఉంటారు.

**మొదటి రోజు దేవరపెట్టే తరలింపు**

పిబ్రవరి 16 ఆదివారం అర్ధరాత్రి కేసారం గ్రామంలో దేవరపెట్టె తరలింపుకు ముందుగా మెంతబోయిన వంశస్థులకు చెందిన దేవరగుడిలో దేవర పెట్టెను అలంకరించారు. వీరు మెంతబోయిన, మున్న, గోర్ల వార్ల సహకారంతో దేవరపెట్టెకు పూజలు నిర్వహించారు. బైకానులు బేరీలు, డప్పు చప్పుళ్లతో కథానానం రూపంలో లింగమంతులు, చౌడమ్మలను ఆరాధిస్తూ మెంతబోయిన గోర్ల వంశీయులతో దీపారాధన చేసి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్యన ఓ లింగా ఓ లింగా నామస్మరణతో పాదయాత్రగా పెద్దగట్టుకు చేరుకొని సంప్రదాయం ప్రకారం యాదవుల హక్కుదారులైన మున్న, మెంతబోయి న వంశానికి చెందిన ప్రతిమ ఇంటి నుంచి మహిళలు మంద గంపలను మోసుకుంటూ జాతరకు బయలుదేరినారు. వీరు దేవరపెట్టె ఊరేగింపుతో పాటు గంపలను ఎత్తుకొని వచ్చి లింగమంతుల స్వామి చౌడమ్మ దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వీరు పూజలు నిర్వహించిన తర్వాతనే మిగతా కులాలకు చెందిన భక్తులు గంపల ప్రదర్శనలు చేశారు.

**రెండవరోజు చౌడమ్మ తల్లికి బోనం సమర్పణ**

యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి జాతరలో రెండో రోజు చౌడమ్మ తల్లికి భక్తులు సాంప్రదాయరీతిలో బోనాలను అత్యంత వైభవంతో సమర్పించారు. ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశానుసారం పెద్దగట్టు జాతర నేపథ్యంలో తెలంగాణ తోపాటు పక్కరాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛతీస్ ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ లకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో, పూలు పసుపు, కుంకుమతో పూజించిన గంపలతో, డప్పు దరువుల శబ్దాలకు నృత్యలు చేస్తూ, ఓలింగా నామస్మరణాలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

**మూడవ రోజు కన్నుల పండుగగా చంద్రపట్నం**

శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. పసుపు కుంకుమ లతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథ ను, శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా జరిపించారు.

**నాల్గవ రోజు నెలవారం**
**దేవరపెట్టే కేసారం తరలింపు**

శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి ఐదు రోజుల జాతర లో భాగంగా నాల్గవ రోజు నెలవార పట్నం మీద శ్రీ లింగమంతుల స్వామి, చౌడేశ్వరి అమ్మవారికి సంప్రదాయ పద్దతిలో మెంతేబోయిన వెంకన్న, మున్నా సందీప్ బోనం ఎత్తుకొన్ని చెల్లించారు. తదుపరి అమ్మవారికి నైవేద్యంను యాదవ పూజార్లు సమర్పించారు. స్వామివారికి నాలుగు రోజులుగా లక్షలాది మంది భక్తులు చెల్లించుకున్నారని వారికి దిష్టి తగలకుండా చౌడేశ్వరి అమ్మవారి ముందు జంతుపూజ చేయటంతో నెలవారీ ఘట్టం ముగిసింది. తదుపరి దేవరపెట్టెను దురాజ్ పల్లి నుండి శివ సత్తుల విన్యాసాలతో, బేరిల చప్పులత్తో, ఓలింగా... నామస్మరణాలతో యాదవ పూజారులు కేసారంకు తరలించారు.

**ఐదవ రోజు మకరతోరణాలు ఊరేగింపు**

చివరిరోజు సూర్యాపేట పట్టణంలో యాదవ పెద్దలు మకర తొరణాలు ఊరేగించి వారి ఇంటి వద్దకు తీసుకెళ్లారు. ఖాసీంపేట యాదవ్ హక్కుదారులు పసిడి కుండలను తమాగ్రామానికి తరలించడటంతో ఐదు రోజుల పాటు జరిగిన జాతర ముగిసింది.

# నిడమనూరు స్టేషన్ ముందు మృతదేహంతో దర్నా



**నిడమానూరు , ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి):** పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగావ్యవహరించారని, మృతదేహంతో నిడమనూరు పోలీస్ స్టేషన్ ముందు బాధితులు దర్నా చేశారు. ఈ సంఘటన గురువారం నిడమనూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలంలోని గుంతకల్ గ్రామానికి చెందిన గోపిశెట్టి శ్రీనివాస్(50) ద్విచక్ర వాహనంపై వెళ్తు ప్రమాదానికి గురుయ్యారు. హైదరాబాద్లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేయించిన ఫలితం లేకుండా పోయింది. ఈ విషయమై జనవరి 4వ తేదిన మృతుని కూతురు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై నిడమనూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. చేసింది. దీంతో నిడమనూరు పోలీసులు ప్రమాదంపై ఏలాంటి కేసు నమోదు చేయలేదు. దీంతో గురువారం మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మృతదేహంతో ఉన్న ఆంబులెన్స్ నిడమనూరు పోలీస్ స్టేషన్ ముందు న్యాయం చేయాలని డిష్కుష్క సమాండ్ చేస్తు దర్నా చేశారు. ఎస్ఐ గోపాల్ రావు చెప్పిన బాధితులు దర్నా విరమించలేదు. జిల్లా అధికారుల ఆదేశాలతో హాలియా సీఐ జనార్ధన్ గౌడ్ నిడమనూరు పోలీస్ స్టేషన్ దర్నా చేశారు. ఎస్ఐ గోపాల్ రావు చెప్పిన బాధితులు దర్నా విరమించలేదు. జిల్లా అధికారుల ఆదేశాలతో హాలియా సీఐ జనార్ధన్ గౌడ్ నిడమనూరు పోలీస్ స్టేషన్కు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకుంటామని దర్నా విరమింపజేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.



## అధికారికంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**నాంపల్లి, ఫిబ్రవరి, 20(ప్రజా జ్యోతి):** మండలంలోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను అధికారికంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్లో మండల తహశీల్దార్ గుగులోతు దేవ సింగ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ హాజరై మాట్లాడారు. బంజారా సంఘాల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని బంజారా వాసులు తహసీల్దార్లకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల తహశీల్దారు లు, సమస్త బంజారా వాసులు, మండలంలోని రాందాస్ తండా, జాన్ తండా, రేఖ్యా తండా, నామనాయక్ తండా, రాజ్య తండా స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి):** మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. దాతలు కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి రాధా దంపతులు, వారి కుమారులు దినేష్ రెడ్డి వరుణ్ రెడ్డి సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. గుడి చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకులు సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# గడువు లోపు సి యం ఆర్ బకాయి పంపించాలి

- అధికారులు మిల్లులలో తనిఖీ లు చేపట్టాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట కలెక్టరేట్, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** సి యం ఆర్ బకాయి గడువు లోపు పంపించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ సమావేశ మందిరం లో మిల్లర్లతో, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 17 లోపు రబీ 2022-23 కి సంబంధించి సి యం ఆర్ బకాయి పడిన 14 మిల్లర్లు ఇచ్చిన గడువు లోపు ఎఫ్ సి ఐ /పౌర సరఫరాల శాఖ కి పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి అలాగే పౌర సరఫరాల సంస్థ మేనేజర్ బకాయి పడిన మిల్లులను నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో గడువు పెంచే అవకాశం లేననందున మార్చి 17 లోపు మిల్లర్లు సి యం ఆర్ బకాయి పంపించెందుకు సహకరించాలని అధికారులు రోజు మిల్లు వారీగా ఎంత బకాయి పంపిస్తున్నారో ప్రతి రోజు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, డి యం ప్రసాద్, సివిల్ సప్లై డి టి లు, ఆర్ ఐ లు, అధికారులు, మిల్లర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కోట రఘునందన్ ఎన్నిక



**నాంపల్లి, ఫిబ్రవరి, 20(ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా కోట రఘునం దన్ ను జిల్లా అధ్యక్షుని సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘ సమస్యలపై కృషి చేస్తానని అన్నారు. పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామర్తపు మురళీ, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గుర్రం శ్రీరాములు, సంగెం పరందాములు, నల్గొండ జిల్లా యువజన అధ్యక్షులు పెండం ధనుంజయ ,మండల యువజన అధ్యక్షులు, గుర్రం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..

# కన్నులవిందుగా జరగాలి

**భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకూడదు**

**దేవాలయం చుట్టూ,డివైడర్ల మధ్య మొక్కలు నాటి సుందరికరించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నుల విందుగా నిర్వహించేలా ముమ్మర ఏర్పాట్లు చేయాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మేళ్లచెర్వు శివాలయం లో వచ్చే శివరాత్రి జాతర ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శివరాత్రి జాతర వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండి ఏర్పాట్లు మొదలు పెట్టి భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా దేవాదాయ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే శివరాత్రి జాతరకి లక్షలాది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా దైవ దర్శనం అందేలా క్యూ లైన్లు ఏర్పాట్లు చేయాలని,దేవాలయం ఆవరణలో సి సి కెమెరా లు ఏర్పాటు, వి ఐ పి లకి ప్రత్యేక దర్శనం కొరకు భక్తులకి ఇబ్బంది లేకుండా ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎడ్లపందాలు, కబడ్డీ పోటీలు జరిగే ప్రదేశం లో వీక్షకులకి ఎండ తగలకుండా చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని అలాగే దేవాలయం బయట భక్తుల కొరకు యల్ ఈ డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ ప్రాంతం నుండి సబ్ స్టేషన్ వరకు ఏర్పాటు చేసే దుకాణాలకు రుసుము తీసుకొని అనుమతి ఇవ్వాలని అన్నారు. దేవాలయం చుట్టూ పూల మొక్కలను నాటాలని సూచించారు. రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ జాతర కొరకు కేటాయించిన అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ జాతరను విజయం విజయవంతం చేయాలని సూచించారు. పంచాయతీ అధికారులతో మాట్లాడుతూ జాతర జరిగే ప్రాంతాలను ఎప్పటికప్పుడు ఎక్కువ సిబ్బంది ని,ట్రాక్టర్లను షిఫ్ట్ ల వారీగా ఏర్పాటు చేసుకొని పరిశుభ్రం చేయాలని,త్రాగు నీరు కొరకు ట్యాంకర్లు,భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాత్కాలిక శాశ్వత టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అలాగే వీధిదీపాలు అన్ని వెలిగేలా చూసుకోవాలని సూచించారు. అన్నదానం జరిగే కల్యాణ మండపం ముందు డ్రైనేజీ పరిశుభ్రం చేయాలని,భక్తులకి త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు పంచాయతీ అధికారులు సమన్వయం చేసుకుంటూ భక్తులకి త్రాగునీటి సమస్య లేకుండా చూచుకోవాలని తెలిపారు. దుకాణాలు రోడ్డు మీదకి రాకుండా వారికి కేటాయించిన స్థలాలలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. సబ్ స్టేషన్ నుండి యన్ ఎస్ పి కాల్వ వరకు పెట్టె దుకాణాల నుండి రుసుము తీసుకొని వారికి అనుమతి ఇవ్వాలని సూచించారు. మేళ్లచెరువు డివైడర్ మధ్యలో మొక్కలు నాటి సుందరికరించాలని సూచించారు. పి హెచ్ సి ముందు ఉన్న పెంట కుంపను, అలాగే చౌటపల్లి రోడ్డు లో యన్ యస్ పి కాల్వ వెంట ఉన్న చెత్తను తరలించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. నీటిపారుదల అధికారులతో మాట్లాడుతు భక్తులు స్నానం చేసేందుకు చింత్రియాల మేజర్ కాల్వలో 3 అడుగుల ఎత్తులో మాత్రమే నీరు ప్రవహించేలా చూసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ ఎక్కడెక్కడ పార్కింగ్ ఏర్పాటు చేస్తారో అక్కడ లైటింగ్ ఏర్పాటు చేయాలని,దేవాలయం ప్రాంగణం లో అలాగె ప్రభల వద్ద సెక్యూరిటీ ఎక్కువగా ఉంచాలని,సి సి కెమెరా లను ఏర్పాటు చేయాలని,భక్తులు ఎక్కువగా వస్తారు కాబట్టి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పెద్ద వాహనాలను దారి మళ్లీంపు చేయాలని సూచించారు. గుడి ఆవరణలో అగ్ని మాపక యంత్రం,మంటలు ఆర్పే గ్యాస్ సిలిండర్లు ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతూ జాతర సమయం లో దేవాలయానికి ప్రత్యేక ఫీడర్,దుకాణాలకి ఒక్క ఫీడర్,పార్కింగ్ వద్ద ప్రత్యేక ఫిడర్,ప్రభల కొరకు ప్రత్యేక ఫీడర్ ల ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని దేవాలయంలో ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ %ఙ% బి అధికారులతో మాట్లాడుతూ కందిబండ వద్ద తెగిన రెండు బ్రిడ్జి ల వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డుకి ఇరువైపులా భద్రత సూచనలు ఏర్పాటు చేయాలని,మేళ్లచెరువు లో ఐ మాక్స్ ఫ్లడ్ లైట్స్ వెలిగేలా చూసుకోవాలన్నారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ 24 గంటలు మూడు షిఫ్ట్ ల వారీగా సిబ్బందికి డ్యూటీ లు కేటాయించి దేవాలయం ఆవరణలో హెల్త్ క్యాంప్,హాస్పిటల్ నందు మరో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని,కోదాడ రూట్ లో ఒక అంబులెన్సు అలాగే హుజుర్నగర్ రూట్ లో మరో అంబులెన్సు ఇలా రెండు 108 అంబులెన్సు లు,104 వాహనం అందుబాటులో ఉంచాలని,అన్ని రకాల మందులు ముందుగానే సమకుర్చుకోవాలని సూచించారు. ఆర్



టి సి అధికారులతో మాట్లాడుతూ జాతర కి ఎక్కువ భక్తులు ఆర్ టి సి బస్సు ద్వారా నే వస్తారు కాబట్టి కోదాడ రూట్ లో,హుజూర్ నగర్ రూట్ లో,చింత్రియాల రూట్ లో సమయపాలన పాటిస్తూ ఎక్కువగా బస్సులు ఏర్పాటు చేయాలని మేళ్లచెర్వులో ఆర్ టి సి బస్టాండ్ లో సిబ్బందిని నియమించి ప్రజలకి బస్సుల వివరాల గురించి తెలియపర్చాలని సూచించారు. తదుపరి వి ఐ పి ల దర్శనం క్యూ లైన్,వి ఐ పి పార్కింగ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎద్దుల పందెం లు నిర్వహించే ప్రదేశం పరిశీలించి ఎద్దుల కొరకు త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభలు ఏర్పాటు చేసే ప్రదేశం లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు,డి యం హెచ్ ఓ కోటాచలం ,ఆర్ %ఙ% బి ఈ ఈ సీతారామయ్య,సి ఐ రజితరెడ్డి,తహసీల్దార్ జ్యోతి,యం పి డి ఓఖాజా ఆజగర్ అలీ,పంచాయతీ కార్యదర్శి ఫరీద్,కమిటీ చైర్మన్ శంబిరెడ్డి,దేవాలయ ఈ ఓ కొండా రెడ్డి, అధికారులు,దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా రోస్ బడ్స్ పాఠశాల వార్షికోత్సవం

- **క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలి**
- **పాఠశాలకు విద్యార్థులు పేరు ప్రఖ్యాత్రులు తీసుకురావాలి**
- **ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి )** విద్యార్తులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో లోని రోస్ బడ్స్ పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి – సంధ్య దంపతులు ముఖ్యతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. విద్యార్థుల ఆటపాటలు వార్షికోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. క్రమ శిక్షణ తో రాణించి పాఠశాలకు పేరు ప్రఖ్యతలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ మాజీ మున్సిపల్ వెన్ రెడ్డి రాజు – సంధ్య దంపతులు, మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్,చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్, రోస్ బడ్స్ పాఠశాల కరెస్పాండెంట్ బేగం జానీ,చైర్మన్ ఎండీ సలీం,డైరెక్టర్ ఎండీ నసీర్



బాబా,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర హుండీ లెక్కింపు

**చివ్వెంల ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో రెండవ అతి పెద్ద జాతరైన పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర 2025 హు డి లెక్కింపు 31,29,686 లక్షల రూపాయలు హుండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈవో కుశలయ్య తెలిపారు. గురువారం పెద్దగట్టు ఆలయ ప్రాంగణం వద్ద ఉదయం నుండి లెక్కించిన హుండీలో 31,29,686 లక్షల రూపాయలు నగదు తో పాటు, 4. 25 గ్రాముల మిశ్రమ వెండి, హుండీలో వచ్చినట్లు అన్నారు. గత సంవత్సరం 2023జాతర కి 25,71,294 లక్షలు రాగా ఈ సంవత్సరం జాతర 5,58,392 లక్షల రూపాయలు స్వల్పంగా హుండీ ఆదాయం పెరిగినట్లు అన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ నరసయ్య యాదవ్,ధర్మకర్తలు వీరబోయిన సైదులు,కుర్ర సైదులు యాదవ్,మెంతబోయిన లింగస్వామి,మెంతబోయిన చిన్నమల్లయ్య,నరేష్ పిల్ల్,స్థిరపంగి సైదమ్మ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

